చిన్నకథ

ఆదర్శానికి అందనివ్యక్తి

మబ్బులు విప్పుకొని వర్షం పడుతోంది ఇదలు విరబోసుకున్న చీకటి వాతావరణపు నిశ్శబ్దాన్ని చీల్చి వేస్తున్న చల్లటి గాలి—రాత్రి యొక్క గంభీరతను వ్యక్తం చేస్తున్నాయి

మహిళా సంఘ సభ్యురాలు శ్రీమతి రంగనాయకమ్మగారు గంటక్రితం నుంచీ కుర్చీలో కూర్చుని తల బద్దలయ్యే తెగ ప్రశాంతులేని ఆలోచనలో నిమగ్నులై ఉన్నారు టేబుల్ ల్యాంపు కాంతి వంతంగా వెలుగుతోంది ఇద్దరు పిల్లలూ ప్రక్కమీద హాయిగా మైమరచి నిద్ర లోతున్నారు రేపు సాయంత్రం మహిళా సంఘ సమావేశంలో "సంఘపై స్త్రీ విలువ" అన్న విషయంమీద ఉపన్యసించ వలసిన అవశ్యకత రంగనాయకమ్మకు వుంది. అందుకే ఈ దీర్ఘాలోచన మధ్య మధ్య మదిలో మెదిలే భావాలను కాగితం మీద "హాట్స్" రూపంలో వ్రాసు కొంటూ వుంది

భర్త చనిపోయి దాదాపు పదేనిమిది సంవత్సరాలు కావొస్తూంది ఇద్దరు పిల్లలూ ఆమే కుటుంబంలో మిగిలిన వక్తులు చాలామంది స్త్రీల స్వభావాల్లో లోపించే కొన్ని ఉత్తమగుణాలు రంగనాయకమ్మలో వున్నాయి ఇరవై ఎకరాల ఆస్తికి హక్కుదారి అయినప్పటికీ ఆమెలో అటు వంటి వోదా ఎక్కడా అగుపించదు ఆడంబరంలేని సౌందర్యం ఆవేశంలేని భావాలు అపకారంలేని ఆశయాలు వరోపకారబుద్ధి—ఆమె మనస్తత్వానికి భూషణాలు ఈ గుణాలే కను కలిగి వుందని ఆమెకు వాస్తవంగా తెలిసు తెలియవచ్చినా ఆమె గర్వపడలేదు సిగ్గు విడియమూ అంతగా లేని లోపం ఆమెదిగాను ఆ రెండూ కలిగివున్న స్త్రీ కానీ, పురుషుడుకానీ దేనికీ ఉపయోగ పడేసేవరకే లేరని అందరళుకు తెలుసు భర్త చనిపోయిన దగ్గర్నుంచీ సంఘసేవలోయేనే లాలసత్వం ఆమెలో కలిగింది తగినట్టుగానే ప్రతిబంధకాలు అట్టే లేవు మహిళా సంఘంలో చేరింది సంఘాధ్యక్షురాలైన కృష్ణవేణమ్మ స్నేహాన్ని త్వరలోనే గట్టి పర్చుకుంది సంఘ సమావేశాలకుహాజరైంది సభ్యులు భుజాలు తడుముకొనేట్లు కన్నువిప్పి చూచేట్లు ఉపన్యాసాలిచ్చింది ప్రస్తుతం సంఘంలో స్త్రీ గౌరవానికు ఎట్లా వుంది? ఇంత తుష్టికి కారణా లేమిటి? స్త్రీ "స్త్రీ"గా బ్రతికేందుకు అవకాశం కల్పించని సంఘ నియమాలను ఎందుకు అతిక్రమించ కూడదు? భార్యను "భార్య"గా పరిగణించని ఈ పురుషులకు సంఘంలో ఇంత గొప్ప ఎక్కువ్నుంచి వచ్చింది? స్త్రీ నీతి యుతంగా చెడటానికి పరిస్థితులేమిటి?—మొదలైన విషయాల మీద రంగనాయకమ్మ ఇచ్చిన ఉపన్యాసాల సారాంశాలు కొనియాడదగ్గని సాంఘిక దురాచారాలను గురించి ఏహారంగంగా ఆమె ఇచ్చిన ఒకటి రెండు ఉపన్యాసాలు విన్న పురుషులు నయితం కలవరపడ్డారు స్త్రీలు తమ హృదయాల్నిదుర్బలపరచుకోరాదు జీవితాంతమూ భర్తలకు దాస్యం చేయటానికి కామ్య భార్యలుగా వస్తున్నామని స్త్రీలు దురభిప్రాయాలకు లోనుకాకూడదు మనస్సుల్లో దాస్యభావం వుండకూడదు అందరూ మనిషి చేసిన మనుష్యులే అందరికీ ఆత్మలూ అభిమానాలు వుంటాయి, ఎక్కువల్నీ, తక్కువల్నీ మనం తెచ్చి పెట్టుకో గూడదు పాతకాలపు మనుషుల మనస్సులను మార్చేందుకూ, సాంఘిక దురభిప్రాయాలను పోగొట్టేందుకూ స్త్రీలు కూడా పాటుపడాలి. ఈ ధోరణిలో ఉంటాయి- రంగనాయకమ్మ ఆశయాలు సమాజాన్ని మార్చటానికి వ్యక్తులు పాటుపడటం వృథాఅనీ, దానంతటి కదే మారాలనీ, మనచేతుల్లో ఏమీలేదనీ స్త్రీ జాగ్రత్త కించిత్తుకూడా లేదని కొంతమంది సభ్యులు ఆమెకు చెప్పారు రంగనాయకమ్మ మందిపోయింది వాళ్ళని వీపాటు చేసింది మీ రిటువంటి అభిప్రాయాలు కలిగివున్నందుకు చింతిల్లుతున్నానని చెప్పింది

జాతికి తట్టుకోలేని మనిషి రంగనాయకమ్మ కొంతమంది విచ్చలవిడ్డ వికృత రూపాలకు ఆమె కంపించి పోతుంది వాళ్ళకు ఎంతమోతాదులో విచ్చం చేసినా ఆమెకు తృప్తి వుండదు ఆమె చాలా మంది పీడలకు పాత్ర నవోయం, ధన నవోయం చేసినంది ఊళ్ళో వాళ్ళు 'ఈమె కిదేం పిచ్చి' అనుకొనే వాళ్ళు ఊళ్ళో కొంతమందికి రంగనాయకమ్మంటే మహా గౌరవమూ అభిమానమూ, ఆదర్శవ్యక్తి అనే మర్యాదా- మరికొంతమందికి అసహ్యమూ ఆగౌరవమూ హేళనా! ఏమైనా రంగనాయకమ్మ తనని గురించి ఊళ్ళో వున్న అభిప్రాయాలను తెక్కచెయ్యదు.

ఊళ్ళో రామయ్య కూతురుకు పంథొమ్మిదేళ్ళు వొచ్చినా అందవంతాలకు తోటు లేకపోయినా—కట్నం ఇచ్చుకోలేని హేతువువల్ల పెళ్ళికావటం లేదు రంగనాయకమ్మ ఆ పిల్లను తన తిమ్మిడుకు వివాహం చేసింది ఈ సంఘటన చాలామందికి ఆశ్చర్యాన్ని కలిగించింది రంగనాయకమ్మ ప్రయోజకత్వాన్ని మెచ్చుకున్నారు వెంకట కృష్ణయ్య ఇరవై యేళ్ళ తన కూతురుకు మొగుడు చస్తే—మళ్ళీ పెళ్ళి చచ్చినా చేయనని పట్టుపడితే రంగనాయకమ్మ సఘాన రెండురోజులు తెప్పి ఎట్టకేలకు వొప్పించి—తన చేతిమీదుగా పునర్వివాహం జరిపించింది ఇటువంటివే మరికొన్ని ఉదాహరణలు వున్నాయి రంగనాయకమ్మ సాంఘిక ప్రయోజనాలను బయటపెట్టేది

గడియారం పది గంటలు కొట్టింది వర్షం తగ్గలేదు వన్నగా వదులుతోంది రంగనాయకమ్మ ఆలోచనలను విరమించుకొని కిటికీలోంచి చల్లగాలి విపరీతంగా వోస్తూంటే—కిటికీ వేసి పడుకుందామనే తలంపుతో కుర్చీలోంచి లేచింది

తలుపు ఎవరో బాదుతూన్నట్టు చప్పుడైంది, రంగనాయకమ్మకు అర్థం కాలేదు ఇంత అర్ధరాత్రిపూట తన ఇంటికి రావాల్సిన అవసరం ఎవరికుంటుంది? తలుపు చప్పుడు అధికమైంది.

ఆ పెళ్ళి తలుపు తీసింది రంగనాయకమ్మ ఒక స్త్రీ వర్షంలో పూర్తిగా తడిసింది తలనుంచి మూసె నీళ్ళు ముఖంమీదుగా అసహ్యంగా కారుతూన్నవి గుడ్డలు తడవడంతో చలికి వొణుకుతోంది నిజంగా ఆమె వొణికేది చలితో కాదు—హృదయంలోని భయంతో-ఎచ్చి చూపులు చూస్తోంది

"ఏమిటి? ఎవరు నువ్వు!" ఈ ప్రశ్న అసహనమా ధాన్నాలు కాకముందే లోపలకు రా!" అని ఆహ్వానించింది రంగనాయకమ్మ

భయపడుతూ లోపలకు వచ్చింది

"ఈ అర్ధరాత్రిపూట నాతో నీకేంపని అసలు నువ్వెవరవు!" ప్రశ్నించింది రంగనాయకమ్మ యథాలాపంగా

ఆ వచ్చిన స్త్రీ వ్యక్తి దగ్ధాలున రంగనాయకమ్మ పాదాలు పుచ్చుకొని

"రక్షించండి నేనాపదలో ఉన్నాను ఈ ఒక్కరాత్రికి మీ ఇట్లో పండుకో నివ్వండి నేలమీదనైనా సరే పండుకొంటాను" అన్నది కన్నీరు జారనీళ్ళలో బక్కం కాగా

రంగనాయకమ్మ చిరునవ్వు నవ్వుకొంది ఆమె హృదయంలోని దౌర్బల్యం దేశంలోని సామాన్య స్త్రీలకు గల దౌర్బల్యంలో కల్పించింది అవకలంటే సూటిగా చెప్పు, రక్షణ కల్పించుతోవన్న!

"నీకేం భయంలేదమ్మా ఈ రాత్రి కాకపోతే విదిరాత్రుల పండుకుందువు గానీ ముందు పొడి బట్టలిస్తాను, అని ధరించు తరువాత మంచితిండి తిరిగా మాట్లాడుకొందాం" రంగనాయకమ్మ పొడిబట్ట లిచ్చింది

ఆ వ్యక్తి తడి బట్టలు మార్చి పొడి బట్టలు కట్టుకుంది రక్షణ దొరికింతనే సంతోషం ఆమెలో నిండుగా కనబడుతోంది కనుక ఆమెను చుట్టుకున్న ఆపద సామాన్యమైంది కాదని అనుకోవాల్సి వస్తుంది

"అన్నం తిన్నావా!" రంగనాయకమ్మ ఆప్యాయంగా అడిగింది ఒక తెలిసినవ్యక్తిని సత్కరించే పద్ధతిలోనే ఆమెను సత్కరిస్తోంది రంగనాయకమ్మ

తిన్నానని తల ఆడించింది కుర్చీలో కూర్చోమని సంజ్ఞ చేసింది రంగనాయకమ్మ

"చెప్పు నీ ఆపద ఏమిటో! సాధ్యమైనంత సహాయం చేస్తాను ఇతర్లకు సేవ చేయటంలోనే నాకు ఎక్కువ తృప్తి ఆనందం వుంటుంది"

మొదట్లో తన దినచర్యతగు చెప్పేందుకు వెనుకాడినా అవసరం కొంది చెప్పక తప్పదు కనుక చెప్ప వారంభించింది ఆ వ్యక్తి

"గతించిన పందొమ్మిదేళ్ళ జీవితం లోనూ ఇంతవరకు నే నెటువంటి అదృష్టానికీ నోచుకోలేదు గతుకులదారిలో గడుకులకు భయపడకుండా నాజీవితాన్ని నెట్టుకువస్తున్నాను

నాకు పదేళ్ళ ప్రాయంలోనే తల్లి దండ్రులు చనిపోయారు అప్పుడు నేను ఆయిదో క్లాసు ఎలిమెంటరీస్కూల్లో చదువుకుంటున్నాను ఇకముందు తల్లి దండ్రులు నా కంటికి కనపడరనే దుఃఖంతోనే వచ్చాను కాని ముందు భవిష్యత్తు ఎట్లా ఉంటుందనే దిగులు నాకు అప్పట్లో లేదు తల్లిదండ్రులు మిగిల్చిన వి మూడెకరాల మంచి మాగాణి ఒక మండువా వెంకుటిల్లు; ఒక దొడ్డి; రెండు వేల రూపాయల కిమ్మత్తుతోనే నగలు వీటి వుంటే మాత్రం- నేను ఒక్కదానిని ఎటా జీవించగలను! మామయ్య నన్ను తన యింటికి తీసుకెళ్ళి ఒక సంవత్సరం ప్రైవేటు చెప్పించి హైస్కూల్లో చేర్పించాడు కాగా చదువుకొని పరీక్షలు పాసవుతూంటే కాలేజీలో చేర్పించి లేదీ జాక్టర్ కోర్సు చెప్పిస్తానని చెప్పాడు మామయ్య నాకుశక్తిలేమి పారుగాఉండేది మామయ్య నాకు చెప్పకుండానే మా ఊళ్ళో ఇల్లూ, దొడ్డీ అరువేలన్నరకు అమ్ముకొచ్చాడు నాకు పెళ్ళి అయ్యే వరకూ మా పొలాల్ని మానాన్న సంపాదించిన ఆ రెండూ యిలా వున్నవనే నా నమ్మకం

నాకు పధ్నాలుగో యేడు కాగానే నా చదువుకు అడు పర్వదింది అందుకు కారణాలు అత్యంతరాలు అత్తయ్య, మామయ్యా పెట్టినవి చాలావున్నవి కాని, నాకు ఒక్కటే కారణంగానూ అత్యంత రంగానూ కనపడలేదు నేను పెద్దమనిషి కావడం నా చదువుకు ముఖ్యమైన ప్రతిబంధకమని కాయిగుడ్డి చెప్పారు నేను చదవాలని పట్టుబట్టాను నాకు ఒప్పుకోలేదు కేడీ డాక్టరు కోర్సు చెప్పిస్తానని కమ్మని కబుర్లు చెప్పి నన్ను మామయ్య కూడా "పెద్దమనిషైన పిమట చదువు పనికిరాదు" అని నొక్కి చెప్పాడు" ఏ ఆధారమూ లేకుండా నేనొక్కత్తినే ఎట్లా చదువుకోనేది? ఇంట్లోనే కూర్చున్నాను ఇంట్లో తిరికినే కూర్చోనివ్వలేదు అత్తయ్య పెట్టిచాకిరీ లేదు మనేది నేను శేయనని లేపటం చూపించాను లాభం లేకపోయింది నామాట ఏం చెల్లుతుంది? మామయ్య కర్కశంగా మాట్లాడాడు నేను పూర్తిగా లొంగిపోయాను వెట్టిచాకిరీ ప్రయత్నంలో వరకూ చేసేదాన్ని అత్తయ్యకు నలుగురు పిల్లలు ఎంతకీ పని తెమలేదాడు ఎంత చేసినా చేయవలసింది ఉండేది తలిదండ్రుల్ని తలుచుకొని చాటుగా యేడ్చేదాన్ని ఒక్క సినిమా చూడటానికిలేదు ఇరుగుపొరుగు ఇళ్ళకు పోవడానికి పిల్లలు పెద్దమనిషైన పిల్ల గడపదాటరాదనేది- అత్తయ్య

ఒక సంబంధం చూసే పదహారో యేడు కాగానే నాకు పెళ్ళి చేశారు ఆ పెళ్ళి చేయటంలో పరుడి విషయమే మామయ్య కానీ అత్తయ్యకానీ కించిత్తు శ్రద్ధ తీసుకోలేదు ఆడఎల్లగడా మనదగర పెరుగుతోన్న నేరానమనమే పెళ్ళి చేయాలి గదా అని చేశారు రెండెకరాలు రెండు వేల రూపాయలు కట్నంకింద ఇచ్చారు మంచిరోజు చూసి నన్ను వారు కానికి పంపించి మామయ్య నన్ను గురించి వున్న భారాన్ని వొదిలించుకున్నారు

నా భర్త స్వతంత్రుడు కాదు తల్లికి చాటువాడు శైశవంనుంచీ ఆమెదగ్గరే పెరిగినవాడు కనుక ఏమిచెప్పినా వేద వాక్యంగా భావించుకుంటాడు నేను కావు రానికి వెళ్ళినదగర్నుంచీ మామ కుష్ట నా విషయం పొత్తిగా మర్చిపోయాడు

నేను కావు రానికి వెళ్ళి సంవత్సరమైంది అప్పటివరకూ నాకు అత్తయ్య వల్ల చెడువు యేర్పడలేదు ఆమె చెప్పిన పనులు చేస్తూనే ఉన్నాను ఇంటిపనులు కొన్ని ఆమెకూడా చేస్తూండేది సంక్రాంతికి పండుగ ఇచ్చాయి నీకట్నంగా యిచ్చిన పొలంలోని పండు అమ్మి డబ్బు పంపాలన్నాడు అత్తయ్య మామయ్యకు రాసి పంపింది ఎరి విరసటు ఊరుకున్నాడు మామయ్య రెండు నెలలు గడిచాయి పైకంవిషయం కనుక్కురమ్మని నాభర్తను పంపింది మామయ్య వారం రోజుల్లో చూసి పంపిస్తానని చెప్పాడట వారమైంది పది వారాలుకూడా అయినవి కాని మామయ్య ధాన్యం అమ్మాలుకు డబ్బు పంపలేదు నాకు మామయ్యమీద అనవ్యాం చేసింది ధాన్యపు పైకం ఎందుకు పంపడు? ఇన్ని సంవత్సరాలుంచీ తిన్నది చాలక వెళ్ళి ఇంకా తినాలని ఆశే! అత్తయ్య నన్ను తీసుకు రమ్మంది నేను తలవత్తలేక పోయాను అవమానంతో క్రుంగిపోయాను పైగా—

"ఇల్లే వాయిదాలుచేసి చివరకు అనలు యెగ చేసే నాళ్ళు చాలామంది ఉన్నారు అల్లుళ్ళ డబ్బంటే అంత తేలికా" అని అన్నది కూడా నాను అత్తయ్య

నేను మామయ్య దగ్గర కెళ్ళాను మామయ్య ముఖం ప్రక్కకు త్రిప్పుకున్నాడు "అదునుకు డబ్బు దొరకలేదు పంపిస్తామలే నీ డబ్బు మా కేమీ అక్కర్లేదు అన్నాడు

"మేం డబ్బు దిగమింగుకొనామనే మీ అత్తయ్య అన్ని కబుర్లూ అంకమంది మనుషులనూ మామీదకు పంపింది కాస్త వెనుకో, ముందో-అడలే డబ్బు కరువుగా ఉంది కనుక అలస్యం పంపేస్తాంలే!" అన్నది మామయ్యభార్య

మామయ్యను ఇంకే మనేది? తిరిగి అత్తగారింటికి వచ్చాను అత్తయ్య చాలా నీచంగా మాట్లాడింది అంతకన్నా తిట్టి పోసింది భర్త మెదలకుండా ఊరుకున్నాడు అప్పట్నుంచీ అత్తగారింట్లో నా బ్రతుకు బరువైంది ప్రతి నల్పలవిషయానికీ వంటడబ్బు యివ్వలేదనే సాధిస్తోంది అంటువెంబుకు నరికిగా తోమకపోయినా, కనీ నరిగ్గా ఊడవకపోయినా, గోడెపాలు పెతుకుతూంటే తెంబుకడలి పాలుబ్రిందపోయినా, తలనొప్పిగా ఉండి అన్నం తినకపోయినా బద్ధగించినా ఏం చేసిన నరే దెప్పి పొడవటమే, వట డబ్బుమీద సాకుపెట్టి నిందించడమే! ఇంకా అటువంటి కొంపలోకే నెట్లా ఉంచేది మనుషులు అంతలో మారిపోయారు ఇన్నాళ్ళనుంచీ అత్తయ్య నటించే అభిమానం శేషలం కృత్రిమమని నాకు ఇప్పే తెలిసిపోయింది

ఒకరోజు ఇంటి వంటపాత్రముందు మినుములు ఎండలోపోసి పనన్నా గొడ్డు వస్తాయేమో చూస్తూ కూలుడమని నాతో చెప్పి పెత్తనాలకు పోయింది అత్తయ్య నేను చూస్తూ ఉన్నాను మధ్యాహ్నమైంది కాకమవుతూంటే కాస్త అటు వంట ఇంట్లోకి వెళ్ళాను ఇంతలో ఎక్కడ్నుంచి వూడివడిందో కోడెదూడ గంతులు వేసుకొంటూ వచ్చి కావమీద యెండలోనిన మినుముల్ని చెదరగొట్టింది నేను కేకవేసుకుంటూ బయటికొచ్చాను ఇంతలో అత్తయ్యకూడా ప్రత్యక్షమైంది

"అయ్యోయ్యో! మినుములన్నీ ఆ వరవన పాడై పోతాంటే ఎక్కడున్నావ్ ఛడవా! నీ కన్నవారి రిచ్చోరనా నీ కింత అశ్రద్ధ మూడు సంవత్సరాలాయె నాడు వెళ్ళయితే వంటడబ్బు ఇంతవరకు ఒక్క చిల్లికాని యివ్వలేదూ! ఇంకా ఏ ముఖంతో

నరిగ్గా మాటలు కాపిన్ అత్తయ్యా! మాటిమాటికీ వంట డబ్బు, వంట డబ్బు అంటావ్ డబ్బుకంటే ఉంచుకుంటామా? అన్నాను నేను అత్తయ్యకు దీటురుమాట చెప్పటం ఇదే ప్రథమం

అనిచ కళ్ళు ఇంకనిచేసి పైగా ముఖానికి సిగ్గులేక ఎదురుకూడా మాట్లాడాలి బ్రతుకు బ్రతకంగా నరికాడు, అంతమాట పడనిదానవు తీసుకు రాలేక పోయినావా? అక్కడికి నాకోడు బయటపడటం అగపడింది కాని, "అన్నది

నేను మరి మాటాడలేదు మామయ్యను మనసులో తిట్టుకొని ఊరుకున్నాను

సాయంత్రం బజార్నుంచీ వచ్చింతరు వాత నా మొగుడితో చెప్పిందో యేమో రావటం రావటంతోనే నాజుట్టు పట్టుకొని అరెంపా ఈడెంపా కొట్టి "ఏమిటే పైగా మా అమ్మతో పోట్లాట వేసుకున్నావట ఎవరు నేర్పిం దీ అహంకారం అని రెండు గుద్దులు వేశాడు ఆ తెల్లవారూ నాకు నిద్రలేదు నేనేగతికి వచ్చానో ఆలోచించుకున్నకొద్దీ ఏడ్పు దెబ్బల బాధా ఎక్కువై కన్ను మీద కూర్చుపడలేదు, కుమిలి కుమిలి ఏడ్చాను

ఈ విధమైన నరకంలో నేను మరో సంవత్సరం జీవించ గల్గాను రెండో సంవత్సరపు వంట కూడా వచ్చింది మామయ్య నసేమిరా పైకం పంపలేదు అత్తయ్య బాధాలు, మిరియాలు నూరుతోంది, కళ్ళల్లో నిప్పు పోసుకుంటోంది

"ఒకరోజు అత్తయ్య పాదగర మామయ్యకు చదాపదాతిట్టి నువ్వెళ్ళి రేపటిలోగా రెండు సంవత్సరాల వంట గనుక తీసుకు రాకపోతే నన్ను ఈ యింటి చాయలకు రానిచ్చేదిలేదు అని కఠినంగా శాసించింది, భర్త దానికి వంతపలికాడు నా గుండెలో చీకటి తెరలు ప్రవేశించినట్లే వంచెయ్యాలి! అటు మామయ్య అత్తయ్యల మధ్య తన జీవితం నలిగిపోతోంది ఎంత ముక్తుకున్నా అమరడబ్బు యివ్వకు ఇస్తాను టాను కాని ఇవ్వను అత్తయ్య ఒక చేపాధి పు నాకు భర్త దెబ్బకు అమాయకుడు తల్లి పిసని కియమంటే అవని దీస్తాడు ముందు గడపమీదకు ఈడ్చాడు పాతివ్రత్యానికి వెనుకటి ఆలోచించే జ్ఞానం తలి వల్లనే చెడగొట్టుకున్నాడు అప్పుడప్పుడూ నాకు ఆత్మహత్య చేసుకో మనను చేసేది కాని ఆఘోరకృత్యాన్ని ఎట్లా చేసేది?

మామయ్యగారి ఊరెళ్ళాను.

"మామయ్యా! మీ మధ్యా మా అత్తయ్య మధ్యా నా బ్రతుకంతా పాడై పోతున్నది డబ్బు ఇవ్వకుండా నన్నెందుకు రాచిరంపాన పెడతావు ఆ ఇంట్లో నివ్వలమీద బ్రతుకు తున్నట్లుంటూన్నది నాకు ఇహ తప్పకుండా డబ్బు రెండు సంవత్సరాల వంటదీ ఇవ్వాల్సిందే లేకపోతే నన్ను రానివ్వరు అన్నాను మామయ్యతో

కాని మామయ్యకు చీమకుట్టినట్లుగా కూడా లేదు చిరునవ్వు నవ్వి

'అంతవరకు వచ్చిందీ వ్యవహారం ఉండు నేమ వచ్చి చక్కగ పెడతానులే నాళ్ళు మనుష్యులు కానట్లుంది కాకనులు పిల్లను చంపుకు తింటున్నారు చూడు అయ్యో! ఖల్లు ఎట్లా చిక్కిపోయిందో' అన్నాడు

నాకళ్ళ వెంట నీళ్ళు జలజల కారినయ్ మామయ్య ధోరణి అల్లా వుంది ఏం చేసేట్టు! మరునాడు మామయ్య

వర్యాలేదు లే అమ్మాయ్ నాళ్ళు డబ్బుకోసం ఏం మాటలన్నా అంటారు మనం పట్టించుకో కూడదు ఇదుగో చూడు! నాకు అవసరమైన పనులున్నాయి ఇవాళ నీతోపాటు వొచ్చేందుకు పడలేదు రేపువచ్చి నీ కావురం చక్కబెడతానులే అన్నాడు

మామయ్యా!' అన్నాను నీళ్ళు నిండిన కళ్ళతో

ఆయన ముఖం ప్రక్కకు త్రిప్పుకున్నాడు

నీ వల్లకే నా జీవితం పెద్దవులుమధ్యమేక చందం లా అయింది ఎందుకు నీకీ స్వార్థం ఇన్ని సంవత్సరాల నుంచీ నా అస్తి మీద అయివేజను తింటున్నావు ఇల్లు, దొడ్డీ అమ్మిన అరువేలన్నర రూపాయలూ నీకింకే ఖర్చు అయిపోయినాయి నానగంబల్లో నగం నీభార్యకు స్వాధీనపర్చావు ఇంకా నాడబ్బుకు కక్కుర్తి పడుతున్నావు నన్ను పచ్చి నరకంలోకి త్రోసి-నీ బ్రతుకు నువ్వు బ్రతుకు పోతుంటున్నావు ఇదేమన్నా న్యాయమా? రేపు నీ కూతుర్ను కూడా ఇట్లా హింసిస్తావా? పాపం పండుతుంది ఇంకకీ ఇంత అనుభవించకపోవు' అన్నాను మనస్సులో రెండు సంవత్సరాలుగా పెచ్చుపెరిగి పోతూన్న ద్వేషాగ్నిని ఆపుకోలేక

ఛట్ బాగబాకు ' అని తిరిగి నా వంక చూడకుండా అజారు వెళ్ళ పోయాడు మామయ్య

నా తల తిరిగిపోయింది ఏమిటి మామయ్య ఉద్దేశ్యం? నాబ్రతుకూ ఏం కాకూడదని? చనిపోతూ చనిపోతూ తండ్రి నన్ను మామయ్యకు వొప్పజెప్పి ఏ మన్నాడు? మామయ్య తనకి చేస్తున్న ద్రోహమేమిటి? అన్యాయ మేమిటి? జ్ఞానమూ, మానవత్వమూ గల మనిషి చేసే పనేనా యిది? ఏ ముఖంపెట్టుకొని అత్తగారింటికి వెళ్ళటం?

ఆరోజు రాత్రివరకూ మామయ్య ఇంటికి రాలేదు ఏదో ఊరు వెళ్ళి ఉంటాడని అత్తయ్యఅన్నది మామయ్య ఇట్లా తప్పించుకొని వెళ్ళడం నాకు నచ్చలేదు మరునాడు ఉదయం కూడా రాలేదు అశక్తుడుగా నాలో దుష్టమైన ఆలోచన ప్రవేశించింది బ్రతకడం దేనికి? భర్త తనని ప్రేమించి, అభిమానించలేని అశక్తుడు వంటడబ్బుకోసం పీక్కు తినే కాకమ్మ-అత్తయ్య డబ్బు కక్కుర్తిగల పాషాణ హృదయంగల పాడు-మామయ్య నాళ్ళమధ్య ఈ పరిస్థితుల పద్మవ్యూహం లోంచి తను బయటపడి జీవితంలో సుఖం పొందలేకపోవడం అశక్యం అనే నిరాశ నిస్పృహా నాలో ప్రవేశించింది బ్రతుకు మీద రోతకలిగింది ఆత్మహత్య చేసుకోవడం మేలని హృదయం తోచింది మిట్ట మధ్యాహ్నం అత్తగారింటికి వెళుతున్నానని అత్తయ్యతో చెప్పి స్టేషనుకు బయలుదేరాను స్టేషనుకు ఫర్లాంగు దూరంలో తుమ్మకెట్లతోవు ఉంది ఆతోవులోంచి రైలుమార్గం వెళుతుంది ఆతోవులో చాలామంది రైలుక్రింద పడతారని ఊళ్ళో వినికిడి జనసంచారం శూన్యం ఆతోవు దగ్గరకు వెళ్ళాను గూడ్స్‌బండి బోగీలు కక్కుకుంటూ, పెద్ద ధ్వని చేసుకుంటూ వస్తోంది పది గజాల దూరంలో రైలు వుండగా తలశాయ పట్టాలమీద పట్టాలని నాదృఢ సంకల్పం కాని భయం ప్రాణాన్ని రక్షించింది అడ్డుపడింది పట్టాలవంక చూస్తుండగానే రైలు ధ్వని చేసుకుంటూ వెళ్ళిపోయింది

చావలేదూ ఈ నీచపు బ్రతుకు బ్రతకలేనూ ఎందేయాలి భగవంతుడా! అనుకొంటూ స్టేషనుకు వచ్చాను టిక్కెట్టు కొనుక్కొని రైలెక్కి అత్తగారి ఊరు చేరుకొనేప్పటికి ప్రొద్దుకూకింది

అత్తయ్య వంటపాకిలో కూర్చుని లంతరు వెలిగిస్తూండగా గడపలోఅడుగు పెట్టాను

'ఏమే! డబ్బు తెచ్చావా' అన్నది అత్తయ్య

కడుపు చెరువయింది దుఃఖం కట్టలు తెంచుకుంది అత్తయ్యా అంటూ అత్తయ్య పాదాలమీద బ్రాలాను మామయ్య వచ్చి చక్కబెడతానన్నాడు అన్నాను కాని నాళ్ళు మనుషులు కాదు డబ్బుకోసం నాకోసం-ఉన్న కాస్త మానవత్వాన్ని చంపుకున్న నీచులు

ఆ రాత్రి అత్తయ్య తిట్టిన తిట్లకు పెట్టిన శాపాలకు నిజంగా నేను బ్రతకవలసిన దానను కాను భర్త చెయ్యి చేసుకున్నాడు శరీరపు పై పొరల్లోకి రక్తం యెగతన్నేటు కొట్టాడు అట్టు పట్టుకొని గడపమీదకు ఈడ్చాడు పాతివ్రత్యానికి వాళ్ళే విరోధం చేసినా" తన అభిప్రాయాన్ని నంతీ వ్యక్తంచేసి అన్నది అరత్మ్మ

ఆగొందిలో మరి ఇద్దరు ఇరుగుపొరుగు స్త్రీలు చేరారు వీళ్ళ సంభాషణలతో అభిప్రాయాల వివరణలతో నూరోయ్ దయా అయింది కావటంతో ఎవరి పనుల్లోకి వాళ్లు నిష్క్రమించారు అత్తయ్య ఇంట్లోకి వెళ్ళింది

"చూడండి, మీ పేరేమిటో " ఒక కొత్త వ్యక్తి ప్రవేశించింది అత్తయ్య నిర్ఘాంతపోయి నిలబడింది శ్రీమతి రంగనాయకమ్మ ఇంట్లోకి వచ్చింది

"మీ కోడలు విషయమై పలువిధాలుగా ఊహించుకొని లేనిపోని అబద్ధాలు చెప్పుకొంటున్నట్టున్నారు నా స్వవివరణ చెబుతాను వినండి మీ అబ్బాయిగారున్నారా?"

ఎవరికైనా? తన కోడలునంగతి ఆమె కెట్లాతెలుసు? ఇదంతా కలగా ఉంది అత్తయ్యకు నిముషంవరకూ ఆమె నోటి నుంచి మాట వెలువడలేదు "మంచం మీదనుంచి లేవలేదు "

"మీ కోడలు చెడ్డదనే అభిప్రాయానికి మీరు అంత తేలిగ్గా ఎట్లా వచ్చారో నేను అర్థం చేసుకోలేకుండా ఉన్నాను మూడు నాలుగు సంవత్సరాలున్నా మీ కోడలు మనస్తత్వాన్ని మీరు గమనించలేకపోయినారన్నమాట కాదు మీకు తెలుసు కాని, మీరు మిమ్మల్ని మోసపుచ్చుకుంటున్నారు, మీ మనస్సుల్ని మీరంతట మీరే కల్మష పర్చుకుంటున్నారు ఎందుకు? ఎందుకీ పాపాన్ని మూటకట్టుకోవాలి? అందుకు కారణాలు అనేకం ఉన్నాయి ఈ తప్పులన్నీ తెలిసి చేసేవే అందునేత ఎక్కువ పాపం సంక్రమించటానికి అవకాశముంది సంటడబ్బు తేలేనందుకు మీ కోడల్ని మీరు ద్వేషిస్తున్నారు అంతేగా! కాదు కేవలం అంతే అయితే కోపనీయమైన విషయం ఏముంది? మీరు ఘోరమైన దుర్మార్గత్వాన్ని కొనితెచ్చుకున్నారు ఆమెజీవితాన్ని తమ చేతులతో నలిపివేయ దలచుకున్నారు, ఆమెనుచంపి, మరో యువతిని మీఅబ్బాయికి వివాహం చేయదలిచారు ఎల్లి పాలుత్రాగుతూ తన్నెవరూ చూడటంలేదు అనుకొన్నపాపమెగా ఈదారుణ కృత్యాన్ని జరిపింప దల్చుకున్నారు ఇది సాధ్యమా? సాధ్యమైతే మీ ప్రాణాలు కరిగాలు మాత్రం శాశ్వతమా? నేరం

(మిగతా 7 వ పేజీలో)

రచన "సులోచన"

వున్నాయి ఇరవై ఎకరాల ఆస్తికి హక్కుదారి అయినప్పటికీ ఆమెలో అటువంటి వోదా ఎక్కడా అగుపించదు ఆడంబరంలేని సౌందర్యం ఆవేశంలేని భావాలు అపకారంలేని ఆశయాలు వరోపకారబుద్ధి-ఆమె మనస్తత్వానికి భూషణాలు ఈ గుణాలే కను కలిగి వుందని ఆమెకు వాస్తవంగా తెలిసు తెలియవచ్చినా ఆమె గర్వపడలేదు సిగ్గు విడియమూ అంతగా లేని లోపం ఆమెదిగాను ఆ రెండూ కలిగివున్న స్త్రీ కానీ, పురుషుడుకానీ దేనికీ ఉపయోగ పడేసేవరకే లేరని అందరళుకు తెలుసు భర్త చనిపోయిన దగ్గర్నుంచీ సంఘసేవలోయేనే లాలసత్వం ఆమెలో కలిగింది తగినట్టుగానే ప్రతిబంధకాలు అట్టే లేవు మహిళా సంఘంలో చేరింది సంఘాధ్యక్షురాలైన కృష్ణవేణమ్మ స్నేహాన్ని త్వరలోనే గట్టి పర్చుకుంది సంఘ సమావేశాలకుహాజరైంది సభ్యులు భుజాలు తడుముకొనేట్లు కన్నువిప్పి చూచేట్లు ఉపన్యాసాలిచ్చింది ప్రస్తుతం సంఘంలో స్త్రీ గౌరవానికు ఎట్లా వుంది? ఇంత తుష్టికి కారణా లేమిటి? స్త్రీ "స్త్రీ"గా బ్రతికేందుకు అవకాశం కల్పించని సంఘ నియమాలను ఎందుకు అతిక్రమించ కూడదు? భార్యను "భార్య"గా పరిగణించని ఈ పురుషులకు సంఘంలో ఇంత గొప్ప ఎక్కువ్నుంచి వచ్చింది? స్త్రీ నీతి యుతంగా చెడటానికి పరిస్థితులేమిటి?—మొదలైన విషయాల మీద రంగనాయకమ్మ ఇచ్చిన ఉపన్యాసాల సారాంశాలు కొనియాడదగ్గని సాంఘిక దురాచారాలను గురించి ఏహారంగంగా ఆమె ఇచ్చిన ఒకటి రెండు ఉపన్యాసాలు విన్న పురుషులు నయితం కలవరపడ్డారు స్త్రీలు తమ హృదయాల్నిదుర్బలపరచుకోరాదు జీవితాంతమూ భర్తలకు దాస్యం చేయటానికి కామ్య భార్యలుగా వస్తున్నామని స్త్రీలు దురభిప్రాయాలకు లోనుకాకూడదు మనస్సుల్లో దాస్యభావం వుండకూడదు అందరూ మనిషి చేసిన మనుష్యులే అందరికీ ఆత్మలూ అభిమానాలు వుంటాయి, ఎక్కువల్నీ, తక్కువల్నీ మనం తెచ్చి పెట్టుకో గూడదు పాతక

చిన్నకథ

(8 వ పేజీ తరువాయి)

బయటపడి పొమ్మంటే నాబోటి వారితల్లి బలవడి మీరు ఉరికంబాల కెక్కడం కూడా సాధ్యమే ఇతర్లకు మనం ఎంత అవకాశం తలపెట్టి చేస్తామో మనల్ని అంత అవకాశానికి వ్యాయం గురి చేస్తుంది తప్పులు బయటపడితే తలలకే చుట్టుకుని బయటపడని తప్పులు చేయటం మాత్రం అసాధ్యం మీకు తప్పులు ఎక్కువగా చేశారు ముఖ్యమైన తప్పు లేవంటే కోడల్ని కష్టపెట్టారు వంట డబ్బు తెమ్మని హింసించారు చివరకు చంపేసుకున్నారు కొడుక్కి మరో పెళ్ళి చేయదలిచారు ఇవన్నీ కేవలం తప్పులే కావు వాటి వెనుక పాపం అధర్మం, నీచం దుర్మార్గం దోషం— కూడుకొని ఉన్నాయి ఆమె చావబోతూ చూసే ఆఖరి చూపు మిమ్మల్ని మొదలంటా నాశనం చేయవచ్చు అమాయకులు మీరంతా అయినా సే పేపి గ్రహించుకోగలుగుతారు మించింది ఏమీ లేదు తమతప్పులు తమకు తెలిసి కావడానికి సంవత్సరాలు పట్టవచ్చు కాని తప్పులు తెలిసిన తరువాత సత్రమార్గానికి కావడానికి రోజులు చాలును

మనంతా ఒకేజాతికి చెందిన వాళ్ళం అంతా స్త్రీలం ప్రస్తుతం సంఘంలో మనం వెనుకబడివున్నాం మనలో విద్య తక్కువ సంస్కారం తక్కువ వివేకం తక్కువ స్వాతంత్రం తక్కువ అన్నీ తక్కువే పురుషులతో పోల్చి చూచుకుంటే మనం ఇట్లా తయారుకావడానికి భగవంతుడు కారకుడు కాడు మనకి మనమే మనపై ఉన్న పురుషుడు ప్రతి విషయంలోనూ అయన క్రింద మనం అణగబడుతున్న వాళ్ళమే ప్రతి విషయానికి పురుషుడుమీద ఆధారపడాల్సిన దుస్థితికి దిగజారబడ్డాం ఈ స్థితినుంచి బయటపడటానికి కృషిచేయాలి అంతే కాని మనలోమనం కాదినలు కాపటం అధికారం వహించి కోడళ్ళను జీతగత్తెల్లాగా చూడటం హింసించటం మొదలైన అవకాశాలు తలపెట్టి మనకు మనమే శిక్షలోపటంవలన అంతకంతకూ మనం కిందికి జారిపోవటంతప్ప మరోప్రయోజనం లేదు

మీయింటి కోడలుగా వచ్చింది మీరు కూడా ఒప్పుడు కోడలుగా ఈ ఇంట్లో ప్రవేశించినవారే! మీ కాళ్ళ కూడు రుంటే ఆమెకూడా మరోఇంటికి కోడలుగా వెళ్ళవలసిందే!—ఇది లోకంతీరు.

ఇందులో ప్రత్యేకించి కోడలుమీద అత్తలకు ద్వేషం ప్రదర్శించడానికి కారణాలు కావ్యకోడగ్గని మరేం లేవు పరాయి ఇంటినుంచి ఆమె కోడలుగా కావటమే! ఇదంతా నేను మీకు చెప్పడం ఎందుకంటే మిమ్మల్ని సంస్కరించాలని మీతో బూజుపట్టి నమ్మకాలని చించివెయ్యాలని, మీ కోడలు మీరు అనుకొంటున్నట్టు మీ కావలానురిడి తోనూ లేదిపోలేదు మా ఇంట్లో ఉంది నేను రక్షణయిచ్చి మా యింట్లో అట్టే పెట్టాను మీ కోడలు మీ ఇంటికి వస్తుంది సహృదయంతో స్వీకరించి ఆదరణతో చూడండి వంటడబ్బు అంటూరా, నేను వాళ్ళ మామయ్యను చీవాట్లుపెట్టి నలుగురు పెద్దమనుష్యుల ఎదుటా కుళ్ళు వంతటినీ కడిగి ఇప్పిస్తాను పంటడబ్బు కోసం కోడల్ని బలియ దలుచుకున్నట్టు ఇతర్లకు తెలిస్తే మీరు ఇంకా తలెత్తుకు తిరగ్గలరా "ఛీ" ని ఉమ్మివెయ్యరూ! నా మాటలు అతిశయమనస్సుల్ని కల్మష రహితం చేసుకొని కోడల్ని 'కోడలు'గా చూడండి ఈ మాటలు మర్చిపోయి పూర్వంలాగా వ్యవహరించారంటే మీరు నరకానికి వేకూ వెళ్ళగలరు ఎందుకు చెప్పండి? వాత్సల్యంలో ఈ పాపాలు.

కాడు కూడా కోడలూ యింట్లో సుఖంగా ఇచే ఆనందించే కళ్ళు కడిళాల్సిందిపోయి కోడలు జీవితాన్ని నాశనంచేయాలని నడుం బిగించి కోవటం న్యాయా? మీకే ఒకకూతురుండి ఇలాంటి హింసే ఆమె అత్తగారైతే ఉండ అష్టకష్టాలు పెడుతూంటే మీ హృదయం ఎట్లా ఉంటుంది? ఆ రంపపు కోతని మీరు భరించగలగారా? మీ కోడలు తలిదండ్రులు లేని దురదృష్టవంతురాలు కనుక కామయ్య స్వార్థపరుడే కాని హేనుం మోసించే వాడు కాదు కనుక-ఆమె పిల్లనా మీ మీద నే ఆధారపడాల్సి వొచ్చింది. ఆమెకు ఈ అన్యాయంచేయడం మానవత్వమైతిన వ్యక్తి చేయవలసిందా కాదు నేను వెళ్ళిపోస్తాను మీ కోడల్ని తీసుకుపోస్తాను నా చేతులో చేయిపెట్టి చెప్పకి-ఆమెను మీరు ఆదరణతో చూడగలరని "రంగనాయకమ్మ ఉపన్యాసాన్ని విరాంచింది

అత్తయ్య నిర్విణ్ణురాలై చూస్తోంది ఉపన్యాసం విశేషపటికి ఆ విడకు చెమటు దిగకారినయ్ హృదయం ఆవేశపడిపోయింది తనేనా యిట్లా కోడల్ని హింసించింది కి మొదటులో ప్రశ్న బయలు దాది

"నాచేతితో చేయిపేయండి" రంగనాయకమ్మకు చేయి వొప్పజెప్పింది, అత్తయ్య రంగనాయకమ్మ ప్రమాణం చేయించుకొంది "చెప్పిస్తాను' నమస్కారం పెట్టి గుమ్మందాటి బయటికి వొచ్చింది నిండైన సంతోషంతో ఒక వ్యక్తిని సంస్కరించగల్గానని గర్వం తృప్తి రంగనాయకమ్మకు ఉత్సాహాన్ని పెంపొందజేసినయ్

శ్రీమతి రంగనాయకమ్మకు పొగడ్తగా మెలకువ వచ్చింది తను కొట్టిన ఒక తమ కన్నదని తెలుసుకొనేప్పటికి ఆవిడ మనస్సు కుంచుకుపోయింది అదర్శాలన్నీ కలలే!

కాని, ఇది కల కాకూడదు తను అత్తయ్యనీ, మామయ్యనీ సంస్కరించి తీరాలి! ఆమె ప్రతుకుమీద మమతమీద కలుగచెయ్యాలి

గడియారం అయిదుగంటలు కొట్టింది దూరంగా మెయిల్ కూతవేసింది గంభీరంగా పులికిక్కి నడి మంచంమీదినుంచి లేచింది రంగనాయకమ్మ

ప్రక్కమంచంమీద ఆ వ్యక్తి లేదు రంగనాయకమ్మకు తీం అర్థంకాలేదు ఎచ్చెత్తినట్టుంది ఇల్లంతా బయట దొడ్డంతా వెదికింది జాడలేదు ఏమైనట్టు? ఏమైనట్టు? ఎక్కడికి వెళ్ళింది? ఎక్కడికి వెళ్ళింది? హృదయం ఆకాటపడ తొచ్చింది అత్తగారింటి వెళ్లివుంటుందా? ఎక్కడికన్నా వెళ్ళిందేమో

తూరుపు రేఖలు చిమ్ముకున్నయ్—రంగనాయకమ్మ ఇంట్లో పచార్లు చేస్తునే వుంది ఆమె ఎక్కడికి వెళ్ళిందో నిర్ధరించుకోలేక పోకున్నది ఆమె వెళ్ళిపోవటం ఆవిడకు పెద్ద షాక్" అయింది హృదయాన్ని ఎండివేస్తూన్నది బాధ మనస్సును కలవరపెడుతూన్నది ఆమె ఆత్మహత్యకు పూనుకున్న దేమోనన్న ఆమనూనం, నరాలను సులిసివేస్తూన్నది తన అదర్శానికి ఎదురుతిరిగిందన్న అవమానం

పొలమనిషి వొచ్చింది పాలకెంబు తీసుకొని పాలుపోసేందుకు "ఇది విన్నారా రంగనాయకమ్మగారూ! తెల్లారగట్ట మెయిలుక్రింద ఆ బ్రిడ్జిదగ్గర ఎవరో అమ్మాయి పడి చచ్చిపోయిందిట జనం విరగబడి చూస్తున్నారు ఇరవై యేళ్ళలోపు వుంటుందట వయస్సు మొగుడు కొడితే అలిగిందో, అత్త విడితే అలిగిందో మహాతల్లి ప్రాణాల్నే తీసుకుంది" పాలమనిషి అన్నది

"ఆ అంతపని జరిగిందీ!" రంగనాయకమ్మకు మూర్ఛవచ్చినంత పనైంది

ఆ పాలమనిషి అటూ ఇటూ చూసి రహస్యంగా "ఆ అమ్మాయి ఆ చెట్టు క్రింద ఇంటి కోడలట అత్తయ్య పంటడబ్బు అమ్మని నానాహింసలూ పెట్టేదట పాపం బాధపడలేక రైలు క్రింద పడిందట ఆ అత్తముండ కి దేబుద్ధి చెప్పండి పంపరిగినా గొప్పగొప్ప వారి ఇళ్ళల్లోనే జరగాలి" అన్నది

రంగనాయకమ్మ ఇంట్లో కెళ్ళి పొంగి పడ్డే దుఃఖాన్ని ఆపుకోలేకుండా కళ్ళ నీళ్ళు నుదుటమీటుంటూ "హృదయ దౌర్బల్యం గల స్త్రీ భావం! పరిస్థితులకు కట్టుకోలేక ఎదిరించ లేక నే భయం తేక జీవితం మీద విసుగు, రోకలిగి ఆత్మహత్య దేనులోపడంతో తృప్తి పడింది కాబోలు! అనుకున్నది

ఆంధ్రరాష్ట్రం బడ్జెట్టులో నిజంగా అయిదుకోట్ల లోటు రాగలదా?

యుద్ధానంతర అభివృద్ధి ప్రణాళికలు

ఆంధ్రుల తరపున ఆంధ్ర ప్రజానీకం తమ అంశెలతో ఆలోచనలతో అన్ని విజ్ఞప్తులు శ్రీ వాన్ చూకు అందజేసిన తర్వాత, తిరిగి జవాబు చెప్పకొనుటకు కూడా అవకాశం లేకుండా చూచి మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంగారు ఉమ్మడి రాష్ట్రపు అంశెలే యిస్తూ 1951—52 లో ఆంధ్రభాగం 5 02 82,000 రూపాయలు, తగులు రాష్ట్రం అని మిగతా రాష్ట్రం రు 2 18 000 ల మిగులు రాష్ట్రమని చెప్పారు అంటే ఆ సంవత్సరం రెండు రాష్ట్రాలకి 41 78 26 000 లు ఆదాయమని 41 71 18,000 రూపాయలు ఖర్చు అని దీనిలో ఆంధ్రభాగాల ఆదాయం 17 69 89 000 రూపాయలని, ఖర్చుకు మించుమలె 22 72 71 000 లు వ్యయం అని అంటే ఆంధ్రభాగానికి తగులు 5 02 82 000 లని తేల్చి చెప్పారు ఇంత విపరీతంగా చెపుతూ కూడా ఆంధ్ర రాష్ట్రం తగులు రాష్ట్రం అని చూపడం తన అభీష్టం కాదని కూడా పాపం ఉపశమన వాక్యాలు చెప్పారు

అయితే మొత్తం రాష్ట్రం తగులు కావాలి లేదా మిగులు కావాలి కాని ఆంధ్రరాష్ట్రం మాత్రమే రేపు విధంగా తగులు అవుతుందో! బోధపడడంలేదు వారు వాన్ చూకు యిచ్చిన అంశెలు బహిరంగం చేయడం అత్యవసరం

ఆంధ్రజిల్లాల ఆదాయం వీలయినంత వివరంగా పరిశీలిద్దాం ప్రథమతః ఆంధ్ర రాష్ట్ర ప్రాధాన్యం వహించని నాటి పాత లెక్కలను గమనించుదాము

ఆంధ్ర జిల్లాల ఆదాయ వ్యయాలు

1932—33 (లక్షలలో)

జిల్లా	ఆదాయం	వ్యయం
విశాఖ	61 46	59 91
తూర్పు గోదావరి	89 07	53,09
పశ్చిమ గోదావరి	65 29	28 11
కృష్ణా	65 55	37 99
గుంటూరు	88 38	45 68
నెల్లూరు	45 27	36 34
కడప	27 27	24 01
అనంతపురం	38,66	26 72
బళ్ళారి	41 72	31 82
చిత్తూరు	28 58	27 67
కర్నూలు	44 42	39,74
ఆంధ్రా మొత్తం	588 67	401 02

ఈ సంవత్సరం చెన్నరాజధాని ఆదాయం 1628 లక్షలు వ్యయం 1522 లక్షలు, 1935-36 సంవత్సరం ఆంధ్ర రాష్ట్ర ఆదాయం ఈ క్రిందివిధంగా తేల్చ బడింది:

శాఖలు	ఆదాయం
భూమి శిస్తు	3 90 66 747
ఎక్సైజు	240 28 437
రిజిస్ట్రేషను	9 45 882
స్టాంపులు	46 12 480
అడవులు	21,48 882
ఆమీలు	17 36 124
మొత్తం	7 25 39 052
మద్రాసు ఆదాయం	15 75 09 000
మద్రాసు వ్యయం	15 85 81 000

దీనితో 1919 శాసనం ముగిసింది 1935 శాసనం ప్రకారం మాతవరాష్ట్రాల ఆదాయాలు రేపర్పడినవి. ఈ 1935 శాసనం

శ్రీ

వావిలాల గోపాలకృష్ణయ్య

ప్రకారం రేపర్పడిన బడ్జెటు అంచనా ఆదాయ వ్యయాలు ఈ క్రిందివిధంగా వున్నాయి:

శాఖ	ఆంధ్ర	మొత్తం	మద్రాసు
భూమిశిస్తు	29498096	893 81 880	
అర్థికవడ్డీ	11421533	2 14 42624	
స్టాంపులు	4329301	1,18 07709	
ఎక్సైజు	24028437	—	
హారెస్టు	2148862	—	
మొత్తం	76092404	159000000	

ఈసంవత్సరం వివిధ రాష్ట్రాల ఆదాయ వ్యయాలు పరిశీలించదగివున్నవి

రాష్ట్రం	ఆదాయం	వ్యయం
మద్రాసు	1590	1590
బొంబాయి	1204	1208
బెంగాలు	1149	1191
యు. పి.	1081	1078
సి. పి.	481	498
అస్సాం	227	308
ఒరిస్సా	168	168
సింధు	318	318
ఆంధ్ర	760	720
నరిహార్డు	108	108
బీహార్	470	482

మాతవరంగా ఒరిస్సా సింధు రాష్ట్రాలు అవతరించిన ఆ ప్రభుత్వాలకు సేమియర్ అవార్డు నమసరించి కేంద్రప్రభుత్వం కోటి రూపాయలవంతున విశాఖమిచ్చిన తర్వాత తనే ఈ ఆదాయం కనపించు చున్నదన్నదీ గమనించాలి

ఆ తర్వాత మనం 1945-46 సంవత్సరాల అంశెలు గమనించుదాము ఈ సంవత్సరం మద్రాసు రాష్ట్ర ఆదాయం రు 4798 లక్షలు వ్యయం 4798 లక్షలు 1935 శాసనం అమలుజరిగి పది సంవత్సరాలలోగా యుద్ధఫలితంగాను ఇన్ ఫ్లేషన్ ఫలితంగాను రేపర్పడిన ఆర్థిక పరిస్థితులలో ఆంధ్రాజిల్లాల ఆదాయ వ్యయాలు గమనించుదాము

1945-46 ఆంధ్రజిల్లాల ఆదాయ వ్యయాలు (లక్షలలో)

జిల్లా	ఆదాయం	ఖర్చు
విశాఖపట్నం	174 70	148 29
తూర్పుగోదావరి	189 80	105 84
పశ్చిమగోదావరి	119 35	68 76
కృష్ణ	162 97	79 65
గుంటూరు	174 83	103 97
నెల్లూరు	85 13	72 44
కడప	58 90	52 99
అనంతపురం	69 63	58 25
బళ్ళారి	82 26	67 04
కర్నూలు	92 88	61 09
చిత్తూరు	67 04	59 46
	1273 51	872 98

రాష్ట్రమొత్తాన చేసే ఆదాయం ఉమ్మడిగా భరించనున్నది కావున జిల్లాలవారీ ఆదాయ వ్యయాలు చూస్తే ఆంధ్రరాష్ట్రానికి 4 కోట్ల రూపాయల నిల్వవుంటున్నది ఈ సంవత్సరం వివిధ రాష్ట్రాల ఆదాయ వ్యయాలుకూడా పరిశీలించదగును.

రాష్ట్రం	ఆదాయం	ఖర్చు
మద్రాసు	4125	4045
బొంబాయి	2909	2909
బెంగాలు	3879	3739
సంయుక్త	2752	2787
పంజాబు	2117	1925
బీహార్	1131	997
మధ్య	948	948
నరిహార్డు	267	279
ఒరిస్సా	284	308
సింధు	307	354
అస్సాం	538	540

యుద్ధఫలితంగా పన్నులు ఇతర ఆదాయాలు ప్రభుత్వాలు పెంచడం యుద్ధానంతర ప్రణాళికలతో ప్రజలకు ఇక్కట్లు మూడం జరిగింది ఇదిదంగా ఇక చూచినట్లు యుద్ధానంతర ప్రణాళికలు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి కేంద్రం యెంత యిస్తుందో అయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత భరించవలెనో వివరించింది ఆ వివరాలివి:

	మొత్తం	కేంద్రంగ్రాంటు	అప్పు	రాష్ట్రం ఖర్చు
రాష్ట్రం				
మద్రాసు	1659	271	—	1388
బొంబాయి	1008	300	—	708
బెంగాలు	1406	1050	200	156
యు. పి.	1816	700	365	751
పంజాబు	914	344	469	101
బీహార్	800	160	—	800
అస్సాం	308	291	17	—
ఒరిస్సా	341	208	33	—
సింధు	340	75	—	100
మొత్తం	8836	3608	1084	3649

ఇందులో మద్రాసు రాష్ట్రం స్వంతగా పెద్దమొత్తం పెట్టుకొనవలెనని నిర్ణయించబడింది ఈ మొత్తం అప్పటికి యుద్ధ బడ్జెట్టులో ప్రజల అవసరాలు విస్మరించి నిలవవుంచిన భారీన్యూ రిజర్వు నుండి వాడుకో కలుగుతుంది ఎన్నో కొత్త పాట్లల్లో మిగిలిన ధనం ఇదే పెరిగి పెరిగి 1949 కి 36 కోట్లలాగా పెరిగింది

ఈ 1945-46 లో ఆంధ్రజిల్లాలు మిగులుజిల్లాలుగా వున్నవని ఆంధ్ర వ్యక్తిపేర్పడినా రాష్ట్ర ప్రభుత్వ వ్యయాన్ని నిర్వహించుకొనవలానికి జిల్లాల రాయంలో సగంమొత్తం 4 కోట్లువున్నదని అదనంగా రిజర్వు రిజర్వువుందని అభివృద్ధి ప్రణాళికను కేంద్రప్రభుత్వం యిస్తానన్న 271 లక్షలలో కనీసం ఒక కోటియినా లాగవలిగితే ఎంత మితంగా చేసినా ఆ సంవత్సరం ఆంధ్ర రాష్ట్రం మిగులురాష్ట్రమేనని తేలింది

ఇక 1946-47 ఆ విషయంచూద్దాం అక్టోబర్లు ఆఖరు సంవత్సరం ఈ సంవత్సరం ఆంధ్ర జిల్లాల ఆదాయ వ్యయాలు ఈ క్రింది విధంగా వున్నవి

1946-47 సంవత్సరం ఆంధ్ర జిల్లాల ఆదాయవ్యయాలు (వేలల్లో)

జిల్లా	ఆదా	వ్యయం
విశాఖపట్నం	18 867	17 619
తూర్పుగోదావరి	21,323	12 741
పశ్చిమగోదావరి	16 057	7 856
కృష్ణా	19 092	10,571
గుంటూరు	19,162	12,627
నెల్లూరు	8 925	9,419
కడప	5 806	6,885
అనంతపురం	6 004	8,871
బళ్ళారి	7 245	8,488
కర్నూలు	7 807	7,845
చిత్తూరు	6 167	9,267
మొత్తం	136 456	110 159

ఈ లెక్కలనుబట్టి రెండుకోట్లు మిగులు తేలుతుంది ఈ సంవత్సరం రిజర్వుకి రిజర్వునుండి 6 కోట్లు ఆదాయంలో కలుపబడింది ఈ బడ్జెట్ ఆంధ్రోదయం ప్రకాశంగారి ఆధిపత్యమున నడిచిన మంత్రివర్గం వేసింది 47 ఆగస్టు 15 న అధికారం భారతీయుల హస్తగతం అయింది

ఆర్థిక వ్యవస్థలో అంత మార్పు కాక పోయినా ప్రజల మనోభావంలో మార్పు సత్యం వచ్చింది ఈ సంవత్సరం ప్రకాశం మంత్రివర్గం మారి శ్రీ టమండూరు మంత్రివర్గం వచ్చింది ఈ సంవత్సరం ఆంధ్ర జిల్లాల ఆదాయవ్యయాలు గమనించండి

ఆంధ్ర జిల్లాల 1947 48 ఆదాయ వ్యయాలు (వేల సంఖ్యలో).

జిల్లా	ఆదాయం	వ్యయం
విశాఖపట్నం	22584	18522
తూ గోదావరి	24660	14139
ప గోదావరి	16888	9394
కృష్ణా	19297	10571
గుంటూరు	17603	13997
నెల్లూరు	7973	9582
కడప	5890	6985
అనంతపురం	4602	7471
బళ్ళారి	8228	8429
కర్నూలు	5885	7761
చిత్తూరు	4509	7952
మొత్తం	134847	114758

ఈ సంవత్సరంకూడా రెండుకోట్లనిలవ వుంది ప్రత్యేకరాష్ట్ర నిర్వాహణకు కావలసిన ఇతర మొత్తాలుకూడా కలుపుకుంటే ఆయవ్యయాలు సరిపోవచ్చు

మద్రాసు ప్రభుత్వం కా కిచ్చిన అవసరపడ అంశెలనే ఆధారంగా చేసుకొని ధార్ కమిషన్ వారు తమ నివేదిక ప్రకారం 1945 46 నుండి 47 48 సంవత్సరంవరకువున్న మూడు సంవత్సరాల అంచనాలపై సరాసరి కట్టి, ఆంధ్ర జిల్లాల ఆయవ్యయాలను కిందివిధంగా చేల్పారు

ధార్ కమిటీ అంచనా

(వేల సంఖ్యలో)

జిల్లా	ఆదాయం	వ్యయం
విశాఖపట్నం	19624	16828
తూర్పుగోదావరి	21654	12565
పశ్చిమ గోదావరి	14960	8041
కృష్ణా	18229	9290
గుంటూరు	18416	12840
నెల్లూరు	8471	8748
కడప	5062	6276
అనంతపురం	5856	7889
బళ్ళారి	7126	7857
కర్నూలు	7498	7072
చిత్తూరు	5898	7722
మొత్తం	132684	104068

జిల్లాంతారీ ఆదాయంలో ఎక్సైజ్ లేకపోయినా కూడా దాదాపు 3 కోట్ల అదనపు ఆదాయం చూపడంకూడా, 16 కోట్ల 52 లక్షల లోటును చూపి కాపాడ రాష్ట్రాల నిర్మాణాన్ని ఎగరగొట్టడానికి పిశాచ వాదనను తయారుచేసింది

ఆ కమిషన్ కు అంశెలు అందజేసిన మద్రాసు ప్రభుత్వంవారు 1948-49 సంవత్సరాల అంచనాలప్రకారం ఆంధ్ర ప్రాంతాన్ని 2 కోట్ల 19 లక్షల లోటు రాష్ట్రంగాను మిగిలిన మద్రాసు రాష్ట్రాన్ని 95 లక్షల లోటు రాష్ట్రంగాను చూపారు ఈ విధంగా తరుగు రాష్ట్రాలను చూపినప్పటికి ఇక ఆ సంవత్సరం మద్రాసు రాష్ట్రం ఆదాయాన్ని 55 కోట్ల 89 లక్షలు గాను, ఖర్చు 55 కోట్ల 54 లక్షలుగాను చూపి, మొత్తాన మిగులు 35 లక్షలు తేల్చి మిగులు రాష్ట్రం భ్యాతిని సాధించారు కనకట కథ తువిధంగా వుండగా ఈనాడు శ్రీ సి సుబ్రహ్మణ్యంగారు ఆంధ్ర రాష్ట్రాన్ని తరుగు రాష్ట్రంగా చూపడం తన ఉద్దేశం కాదంటూ, ఎంతో సానుభూతి కున్నవై క్రమ్మరిస్తూ, ఆంధ్రరాష్ట్రం భవిష్యత్తు నిర్ణయించడానికి వచ్చిన వాన్ చూకు లోటు రాష్ట్రంగా చూపడంతో అంతర్యమేమిటి?

ఈ సంవత్సరపు అంశెలు శ్రీ గోపాల రెడ్డిగారు ఆర్థికమంత్రిగా అసెంబ్లీలోను, కౌన్సిల్లోను యిచ్చారు శ్రీ గోపాల రెడ్డిగారు అసెంబ్లీలో మద్రాసుజిల్లా అంశెలు జిల్లావారీ అంశెలలో యివ్వలేదు. అయితే, వివరణలోమాత్రం మద్రాసునగరంలో రాష్ట్రపాలనకు సంబంధించిన ఖర్చులన్నీ మద్రాసు జిల్లా క్రింద వేశామని చెప్పారు మద్రాసునగరం ఆదాయవ్యయాలు ఈ క్రింది విధంగా చూపారు:

మద్రాసు నగరం (వేలలో)

ఆదాయం	214426
వ్యయం	186570

ఈ అంశెలను బట్టి మద్రాసు నగరానికి విశేషంగా ఆదాయం వస్తున్నదనే క్రమ కలుగుతుంది కాని నగరం ఆదాయంగా చూపబడినదానిలో జిల్లా కు సంబంధించిన వర్చులు అనేకం వున్నాయి ఉదాహరణకు, ఆదాయపు పన్నులో కేంద్రం చెన్నరాజధానికి చెల్లించాగం మొత్తం రాజధానికి చెందవలసినదైనా దాన్ని కేవలం చెన్నపురి ఆదాయంగానే చూపించడం పరిపాటి. ఈ విధమైన వర్చుల వివరాలివి:—

1 ఆదాయపు పన్ను వాటా	842 22
2 కేంద్రం అధికారాల వృత్తి కిచ్చిన విశేషం	810 00
3 విద్యుచ్ఛక్తి నికరాదాయం	90 00
4 ఆటవీశాఖ ఆదాయం	159 58
5 పబ్లిక్ వర్క్సు శాఖ	58 24
6 అప్పులపై వడ్డీ	76 50
మొత్తం	1581 54

మద్రాసు ట్రాన్సుపోర్టువల్ల ఆదాయం కూడా ప్రత్యేకంగా అంచనా వేశారు అది 90 లక్షలు ఇక శాస్త్రీలు లెక్కలను బట్టి చూస్తే ఆంధ్ర ఆంధ్రేతర ప్రాంతాల అంశెలు ఈ క్రిందివిధంగా ఉన్నవి:

ఆదాయం (వేలలో)

వర్గు	ఆంధ్ర	ఆంధ్రేతర
భూమిశిస్తు	33197	48682
ఎక్సైజు	16882	20822
స్టాంపులు	21062	38698
రిజిస్ట్రేషన్	2471	6294
మోటార్ల పన్ను	5290	14455
జనరల్ సేల్స్ టాక్స్	28178	102128
ఇతర పన్నులు, డ్యూటీలు	3520	17212
ఇతర నరాసరి పన్నులు	8807	29085
మొత్తం ప్రత్యక్షపు పన్నులు	119452	271871
ఫారెస్టు, పబ్లిక్ వర్క్సు శాఖలు (విద్యుచ్ఛక్తి శాఖ)	1778	19312
పాగాకు పన్నుక్రింద	770	1480
కేంద్రమిచ్చేది		
ఇన్ కంటాక్స్	80741	68481
విశాఖ		
అధికోత్పత్తిగ్రాంటు	11315	19685
కాస్టమ్ కాస్టెన్సులపై వడ్డీ	2552	4489
కొన్నిరగ్గిలువులు	1566	2 726
మొత్తం ఆదాయం ఎక్సైజ్ తో నవా	165037	367498
ఎక్సైజు మినహా	148705	347171

వ్యయం (వేలలో)

వర్గు	ఆంధ్ర	ఆంధ్రేతర
పరిపాలన	21889	36479
న్యాయసాలన	45 70	10488
శెడ్యూల్ కాస్టులు	1877	9181
పోలీసు	18604	46696
విద్య	80 296	58 697
వైద్య ఆరోగ్య శాఖ	9 288	27,473
వ్యవసాయం, పరిశ్రమ నహకారం		
శాఖలో	8 125	25 928
ఇతరవర్గులు	82,089	1 85 928
వర్తుశాటులు	44 025	44 025
మొత్తంఖర్చు	1 70 618	3 56 780
	1 48 705	3 47 171
మొత్తం ఆదా	21 908	9 559

ఈ అంశెలతర్వాత మనకు అంశెలు లభించడంలేదు ఒకటి రెండుమాటలు ప్రశ్నలువేసినా అవి తేలలేదు కాని ఈ క్రింది అంశెలు ప్రభుత్వ అంచనాలుగా చెప్పబడుతున్నవి

ఆంధ్రప్రాంత వివరాలు

(వేల సంఖ్యలో)

	ఆదాయం	వ్యయం
ధార్ నరాసరి		
లెక్కలు	1 82 684	1,04,068
ధార్ అంచనా	1,20 679	1,85 852
మద్రాసుఅంచనా	1,27,079	1 68 482
1948-49	1 33 171	1 77,790
1948-49	1,47 800	
ఏ సుబ్రహ్మణ్యం(53)	1,76,989	2 27 271
అంటే లోటు	5 02 820	

అంశెలే పరిశీలించితే అది గతవిధిగా తయారైనదానిలో నిజమెంతో అసత్యం ఎంతో కూడా తేల్చుకోలేని స్థితి తీసికొని వస్తుంది ఎవరెన్ని చెప్పినా ఆంధ్ర రాష్ట్రం అన్నిరాష్ట్రాలవలెనే మిగులు రాష్ట్రమో తరుగురాష్ట్రమో అవుతుందే కాని ఇండియాలోని అన్నిరాష్ట్రాలు మిగులు రాష్ట్రాలు కాగా అది మాత్రం తరుగురాష్ట్రం కాగలదనడం సబబుకాదు ఎన్నో తరుగుకూడా ప్రస్తుతం తరుగు రాష్ట్రమే కాగా, ఆంధ్ర రాష్ట్రం బడ్జెటులో పెద్ద లోటువుంటుందని తెలిసిరావడం ఏమి కావ్యం!

పొగాకువల్ల కాంది 1948 49 లో ఉమ్మడి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వంనుండి 22 కోట్ల రూపాయలు వచ్చినవి సాధారణంగా ప్రతి సంవత్సరం కూడా ఇంతే వస్తున్నది దీనిని ఆంధ్రా ఆంధ్రేతర రాష్ట్రాలకు విభజించుచూ ఆంధ్రరాష్ట్రానికి 7 లక్షల 70 వేలు ఆంధ్రేతర రాష్ట్రానికి 14 లక్షల 30 వేలు లేటాయించారు అయితే పొగాకువంట గమనించితే ఉమ్మడి రాష్ట్రంలో 1950-51 సంవత్సరంలో మొత్తం పొగాకు పొగు 3,76 776 ఎకరాలలో వేశారు అందులో 3 36 165 ఎకరాలు ఆంధ్ర జిల్లాలలో వేశారు అంటే 3,36 165 ఎకరాలు వంతే ఆంధ్రజిల్లాలకు 7 లక్షల 70 వేలు వస్తే 40 వేల ఎకరాలు వేసే ఆంధ్రేతర ప్రాంతానికి 14 లక్షల 30 యివ్వడం జరిగింది ఈ విధంగా ఇంకా ఎన్ని అంశెలు బయటపడవలసివుంటో!

తమిళనాడు కాంగ్రెసు సంఘం ఆంధ్ర రాష్ట్రాన్ని అసాధ్యగా వర్ణించి, కూలి పోవుచున్నట్టు చెప్పారు అయితే ఎందుకు వారికి కడప నమ్మకయంలో విడిపోక దానికి అంగీకరించకూడా?

జస్టిస్ వాన్ చూకు మద్రాసు ప్రభుత్వం యిచ్చిన అంశెలు బహిరంగ పరచడం అవసరం అటులే 1950వ సంవత్సరంలో పర్పడిన ఆంధ్రరాష్ట్ర విభజన నివేదికను కూడా ప్రకటించడం అవసరం. ప్రజలు సుదీర్ఘంగా చర్చించ వలసిన విషయం అతి రహస్యంగావుంచడం, వాన్ చూ నిర్ణయం అయిన తర్వాత, ఈ అంశెలు యివ్వడం అన్యాయం ఏవరెన్ని అన్నా ఆంధ్రరాష్ట్రం తరుగు రాష్ట్రం అనడం తప్ప అది వ్యయం పోవక రాష్ట్రం కాగలదు! అవుతుంది

ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్య

జాతి విద్వేషమేనని కలేల్కర్ అభిభాషణ

బొంబాయి, ఫిబ్రవరి 6—కెనకల్లి వల్లాల స్థితిగతుల పరిశీలనసంఘం అధ్యక్షుడు కాకాసాహెబ్ కలేల్కర్ నేడిక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచాన్ని నేడు పొడుచుకొంటున్న అనేక సమస్యలు విభిన్నజాతులమధ్య వుండతగు సహృద్భావ సంబంధ కాంక్షలకు సంబంధించినవేనని పేర్కొన్నారు ఆధునిక పరిస్థితులను గురించి తన అభిప్రాయాలను ప్రకటిస్తూ అయన యిలా అన్నారు:

"అఫ్రికాలో